నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

శుక్రవారం 3 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 3, 2023 | JAGTIAL | పేజీలు : 12 PAGES


## నా జీవితం మీకే అంకితం

నన్ను నియోజకవర్గ ప్రజలు అనేకసార్లు గెలిపించారు. మరోసారి మీ బిడ్డగా మీ ముందుకొచ్చా. ఈసారి కూడా ఆశీర్వదిస్తే నా జీవితం మొత్తం నియోజకవర్గ ప్రజలకే అంకితం చేస్తా. పేద కుటుంబంలో పుట్టిన నాకు రాజకీయ అవకాశం కేసీఆర్ ఇస్తే.. ఈ నియోజకవర్గ ప్రజలు నన్ను అంచలంచెలుగా ఎత్తుకు ఎదిగేలా చేశారు. పేదింటి బిడ్డగా నాకు అందరి కష్టాలు తెలుసు. అన్ని వర్గాలను సమదృష్టితో చూస్తూ.. సీఎం సహకారంతో వందలాది కోట్లు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నా.

**- ధర్మపురి ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్**





సభలో అభివాదం చేస్తున్న అధినేత, సీఎం కేసీఆర్

# ధర్మపురి అంతటికే ఒకేసారి దళితబంధు



ధర్మపురిలో ప్రజా ఆశీర్వాద సభకు అశేషంగా తరలివచ్చిన నియోజకవర్గ ప్రజలు

## కొప్పుల ఈశ్వర్‌ను 75 వేల మెజార్టీతో గెలిపించండి

## హుజూరాబాద్ తరహాలో నియోజకవర్గం మొత్తం వర్తింపజేస్తాం

..వివరాలు 2లో

- ధర్మపురి నాడు ఎలా ఉన్నదో.. ఇప్పుడెలా ఉన్నదో పోల్చిచూడండి
- 40వేల ఎకరాల సాగు భూమి 1.30 లక్షల ఎకరాలకు చేరింది
- గత పాలకులకు గోదారి పుష్కరాలు నిర్వహించాలన్న సోయే లేదు
- స్వరాష్ట్రంలో అంగరంగ వైభవంగా జరుపుకున్నం
- నృసింహ క్షేత్ర అభివృద్ధికి ₹100 కోట్లు ఇచ్చాం.. అవసరమైతే మరిన్ని నిధులిస్తాం
- ప్రజలారా ఆలోచించి ఓటు వేయాలి
- ధర్మపురి ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్



‘వచ్చే ఎన్నికల్లో ధర్మపురి ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను 75 వేల నుంచి 80 వేల మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గంలోని దళిత కుటుంబాలన్నింటికీ ఒకేసారి దళితబంధు ఇస్తం. హుజూరాబాద్‌లో ఇచ్చినమాదిరిగా ప్రతి దళిత కుటుంబానికి ఒకేసారి పథకాన్ని వర్తింపజేసి తీరుతం. మీ ఎమ్మెల్యే ఈశ్వర్ చాలా మృదు స్వభావి, సౌమ్యుడు, కార్మిక రంగం నుంచి వచ్చిండు. పట్టుబట్టి నిధులు తెచ్చుకొని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకున్నడు. కొప్పుల ఎమ్మెల్యే కాక ముందు ధర్మపురి ఎలా ఉండేది? నేడు ఎలా ఉన్నదో పోల్చిచూడండి. ఈశ్వర్‌ను ఆశీర్వదించి, మరొకసారి అసెంబ్లీకి పంపాలి’ అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ధర్మపురిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు హాజరై, అశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగించారు. నాటి సమైక్య పాలనలో అనుభవించిన కష్టాలను, నేటి స్వరాష్ట్ర పాలనలో సాధించిన విజయాలను వివరించారు. గత పాలకులకు ధర్మపురిలో గోదావరి పుష్కరాలు నిర్వహించాలన్న సోయే లేదని మండిపడ్డ ఆయన, స్వరాష్ట్రంలో ఘనంగా నిర్వహించుకున్నామని గుర్తు చేశారు. నృసింహ క్షేత్ర అభివృద్ధికి ₹100 కోట్లు ఇచ్చామని, అవసరమైతే మరిన్ని నిధులిస్తామని చెప్పారు.

**- జగిత్యాల, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ)**

# దద్దరిల్లిన ధర్మపురి

## సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్

**నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన ప్రజానీకం**

**ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నీరాజనం ● జోష్ నింపిన ప్రగతి ప్రదాత ప్రసంగం**

**అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌పై ప్రశంసల వర్షం**

..మధ్యపేజీలో

ధర్మపురి దద్దరిల్లింది. వేలాది మంది కేరింతలతో దరువేసింది. గురువారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజానీకం తరలి వచ్చి, అధినేత కేసీఆర్‌కు బ్రహ్మరథం పట్టింది. ‘జై కేసీఆర్’ ‘జై ఈశ్వర్’ అని నినదిస్తూ.. గుండెల్లో దాచుకున్న ప్రేమను ప్రదర్శించింది. సీఎం కేసీఆర్ సభా వేదికగా నాటి, నేటి పాలనను వివరించారు. గడిచిన తొమ్మిదిన్నరేండ్లలో జరిగిన అభివృద్ధి గురించి చెబుతూనే.. మరోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదిస్తే భవిష్యత్‌లో కలిగే ప్రయోజనాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. ఓటు వజ్రాయుధమని, ఆలోచించి వేయాలని, ఏమాత్రం పొరపాటు చేసినా ఐదేళ్లు నష్టపోతామని సూచించారు. బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. మొత్తంగా పదిహేడు నిమిషాలపాటు ప్రసంగించి ఆకట్టుకోగా, సభికులు ఆసక్తిగా విన్నారు. ఆద్యంతం జేజేలు పలుకుతూ మద్దతు తెలిపారు.

**- కరీంనగర్, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

### నేడు కోరుట్లకు అధినేత కేసీఆర్

- ప్రజాశీర్వాద సభకు రాక
- పెద్దగుండు వద్ద ఏర్పాట్లు
- చిన్నా, పెద్దా తరలిరావాలి: ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ ..11లో

### కోరుట్ల సరికొత్త ప్రగతి

..10లో

- తొమ్మిదిన్నరేండ్లలోనే ఊహించని అభివృద్ధి
- వేలాది కోట్లతో పనులు.. మారిన రూపురేఖలు
- గడపగడపకూ సంక్షేమ ఫలాలు

### నేటి నుంచే నామినేషన్ల పర్వం

..11లో

- ఉదయం 11గంటల నుంచే ప్రక్రియ షురూ
- ఈ నెల 10 వ తేదీ వరకు స్వీకరణ